ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 18.12.2025 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల అధ్యక్షుల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు హైదరాబాద్ లో ప్రారంభిస్తారు.

2. పంచాయతీ ఎన్నికల ప్రక్రియ పూర్తి కావడంతో ఈ సాయంత్రం 5 గంటలకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి ముగిసిందని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది.

3. గ్రామ పంచాయతీ ఎన్నికల ఫలితాలు రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల తీర్పు అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు.

4. రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు చలి గాలులు వీస్తాయని వాతావరణ విభాగం 9 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

---------------------------

**PSCs జాతీయ సదస్సు:**

రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల అధ్యక్షుల జాతీయ సదస్సును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు హైదరాబాద్ లో ప్రారంభిస్తారు. తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సదస్సు నగర శివార్లలోని ఫిల్మ్ సిటీలో రెండు రోజుల పాటు జరుగుతుంది. ఉపరాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ శనివారం ముగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, UPSC ఛైర్మన్ అజయ్ కుమార్ ఈ సదస్సులో పాల్గొంటారు. ప్రభుత్వ ఉద్యోగ నియామక ప్రక్రియల్లో పారదర్శకత,

జవాబుదారీతనం పెంచడం, పరీక్షల నిర్వహణలో ఎదురవుతున్న సవాళ్లు, ప్రవేశపెడుతున్న సంస్కరణలు, ఆధునిక సాంకేతికత ఉపయోగించటం, రాష్ట్ర కమిషన్లు ఎదుర్కొంటున్న న్యాయపరమైన అంశాలు వంటి పలు అంశాలను ఈ సదస్సు చర్చిస్తుంది.

**MSL**

---------------------------------

**జ్ఞానేష్ కుమార్**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రేపు శంషాబాద్ ఎయిర్ పోర్టు చేరుకుని శ్రీశైలం పుణ్యక్షేత్రానికి వెళతారు. ఎల్లుండి హైదరాబాద్ లోని గోల్కొండ కోట, హుస్సేన్ సాగర్, చార్మినార్ సందర్శిస్తారు. ఆదివారం సాలర్ జంగ్ మ్యూజియం సందర్శనతో పాటు రవీంద్రభారతీ ఆడిటోరియంలో బూత్ లెవల్ ఆఫీసర్ల మీటింగ్ లో పాల్గొంటారు.

**జీఎస్**

------------------------

**ఎన్నికల సంఘం**

రాష్ట్రంలో గ్రామ పంచాయతీ రెండో సాధారణ ఎన్నికల ప్రక్రియ పూర్తయిందని, దీంతో ఎన్నికల ప్రవర్తనా నియామవళి ఈ రోజు సాయంత్రం 5 గంటలకు ముగిసిందని రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మొత్తం 11 వేల 497 సర్పంచు స్థానాలకు, 85 వేల 955 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు జరిగాయని వీటిలో 1205 సర్పంచు స్థానాలు, 25 వేల 848 వార్డు సభ్యుల స్థానాలు ఎక గ్రీవమయ్యాయని వెల్లడించింది. మూడు దశల్లో జరిగిన ఎన్నికల్లో ఒక కోటి 35 లక్షల మంది ఓటర్లు పాల్గొనగా రికార్డు స్థాయిలో 85.3 శాతం ఓటింగ్ నమోదైందని తెలిపింది. ఎన్నికల విధుల్లో ఉండగా మరణించిన ములుగు జిల్లా ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్, ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన ఏఈ కట్ట రాజులకు నివాళులర్పిస్తూ వారి కుటుంబాలకు

ప్రభుత్వం ఎక్స్ గ్రేషియా చెల్లించాలని జిల్లా  కలెక్టర్లకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది.

**జీఎస్**

-----------------------

**ముఖ్యమంత్రి-ఫలితాలు:**

ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తామని,

గ్రామ పంచాయితీ ఎన్నికల ఫలితాలు రెండు సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనపై ప్రజల తీర్పు అని ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు రేవంత్ రెడ్డి చెప్పారు. హైదరాబాద్ లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, పలువురు మంత్రులతో కలసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, గత రెండేళ్ళలో జరిగిన అన్నీ ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీకి అనుకూలంగా విస్పష్టమైన తీర్పు ఇచ్చారనీ, అందుకు తమ ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలే కారణం అన్నారు. తమ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీలతో పాటూ, స్వేచ్ఛా అనే ఏడవ గ్యారంటీ కూడా ఇస్తున్నట్లు చెప్పారు.

**(Soundbyte-CM)**

ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ, శాసనసభ్యుల అనర్హత విషయమై స్పీకరు నిర్ణయంపై రాజకీయ పార్టీగా స్పందించేది ఏమీ లేదని ముఖ్యమంత్రి అన్నారు.

**MSL**

--------------------------------

**లోక్ అదాలత్**

ఈ నెల 21వ తేదీన జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర లీగల్ సర్వీసెస్ అథారిటీ ప్రకటించింది.  హైకోర్టు నుంచి తాలుకా స్థాయి కోర్టుల వరకు అన్ని స్థాయిల్లో నిర్వహించే ఈ లోక్ అదాలత్ లో పెండింగ్ లో ఉన్న కేసులను పరిష్కరించనున్నట్లు వెల్లడించింది. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపింది.

**జీఎస్**

-----------------------------

**లోక్ అదాలత్**

ఈ నెల 21న నిర్వహించే లోక్ అదాలత్ ను  కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి అన్నారు. దీనివల్ల ఇరువర్గాలకు సత్వర న్యాయం చేకూరుతుందని ఆకాశవాణితో మాట్లాడుతూ...

**బైట్ - పద్మావతి**

**పీటీసీ - జగిత్యాల**

-------------------------

**కేటీఆర్**

సిరిసిల్ల నియోజకవర్గం పరిధిలో పంచాయతీ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి బలపరిచిన అభ్యర్థులు ఎక్కువ మంది సర్పంచులుగా గెలవడం పట్ల ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కె.తారక రామారావు ఒక ప్రకటనలో సంతోషం వ్యక్తం చేశారు. 117 గ్రామ పంచాయతీలకు గాను  80 మంది బీఆర్ఎస్ మద్దతుదారులు  విజయం సాధించారని అన్నారు. రెండు దశాబ్దాలుగా సిరిసిల్ల ప్రజలకు బీఆర్ఎస్ పార్టీతో ఉన్న అనుబంధం ఎంత బలమైనదో ఈ ఫలితాలు మరోసారి రుజువు చేశాయని, నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

**పీటీసీ – రాజన్న సిరిసిల్ల**

-------------------------

**కార్మిక రాజ్య బీమా సంస్థ**

కొత్తగా అమల్లోకి వచ్చిన సామాజిక భద్రత కోడ్‌లో వేతన వివరణను మార్చడంతో భారీ సంఖ్యలో కార్మికులు ఈఎస్ఐసీ వైద్యసేవల కిందకు రానున్నారు. ఇకపై 42 వేల రూపాయల కన్నా తక్కువ వేతనం పొందుతున్న కార్మికులకు బీమా వైద్యసేవలు అందే

అవకాశాలున్నాయి. ఇప్పటివరకు 21 వేల రూపాయల లోపు ఉంటే ఈఎస్ఐసీ పరిధిలోకి వచ్చేవారు.

**జీఎస్**

-----------------------------

**వాతావరణం**

రాష్ట్రంలో వచ్చే మూడు రోజుల పాటు చలి గాలులు వీస్తాయని వాతావరణ విభాగం తెలియజేసింది. ఆయా జిల్లాల్లో అక్కడక్కడ కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫబాద్, సంగారెడ్డి, మెదక్, మంచిర్యాల, వరగంల్, హన్మకొండ, వికారాబాద్, కామారెడ్డి జిల్లాలకు పసుపు రంగు హెచ్చరిక జారీ చేసింది.

**పీఎస్**

------------------------------

**"మీ డబ్బు, మీ హక్కు**

బ్యాంకుల్లో క్లెయిమ్ చేసుకోని డబ్బులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వ ఆర్థిక మంత్రిత్వ శాఖ "మీ డబ్బు, మీ హక్కు" అనే ఇతివృత్తంతో అమలు చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఎల్లుండి సంగారెడ్డి జిల్లాలోని అన్ని బ్యాంకుల ఉమ్మడి శిబిరం  నిర్వహిస్తున్నట్లు జిల్లా లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ నర్సింగ్ రావు  తెలిపారు.

క్లెయిమ్ చేసుకోని బ్యాంకు పొదుపులు, షేర్లు, డివిడెండ్లు, మ్యూచువల్ ఫండ్లు, బీమా తదితర బ్యాంకుల్లో పోగైన డబ్బులను వాటికి సంబంధిన వాళ్లు క్లెయిమ్ చేసుకునేందుకు వీలు కల్పించాలన్న లక్ష్యంతో దీనిని చేపట్టారు.

**SANGAREDDY. PTC**

---------------------------------

**ములుగు జిల్లా**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రత్యేక ఎరువుల బుకింగ్ యాప్ రైతులకు అందుబాటులోకి వచ్చిందని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు.ఈ యాప్ ద్వారా రైతులు ఎరువులను బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ....

**బైట్ కలెక్టర్**

**PTC Mulugu**

----------------------

**రాజన్న సిరిసిల్ల జిల్లా**

జిల్లాలోని రైతులందరికి ఎరువుల బుకింగ్ యాప్ గురించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులను రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగర్వాల్ ఆదేశించారు. చంద్రంపేట రైతు వేదికలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ.... ఆయిల్ పామ్ సాగుకు ఆసక్తిగా ఉన్న రైతుల వివరాలు నమోదు చేయాలని సూచించారు.

**పిటిసి, రాజన్న సిరిసిల్ల**

-------------------------